# వైఎస్ఆర్-అన్నమయ్య

వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 03 సెప్టెంబర్ 2023


## గోపాలస్వామి కొండలో కిక్కిరిసిన భక్తులు



అట్లూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

అట్లూరు మండలం లంకమల అభరణ్యంలోని గోపాలస్వామి కొండలో శ్రావణమాస వారోత్సవాలు మూడో శనివారం వైభవంగా ప్రారంభం. శ్రావణ మాసంలో గోపాల్ స్వామి కొండల్లో నాలుగు శనివారాలు ఉత్సవాలు నిర్వహించనున్నారు. మహా విష్ణువు దశావతారాల్లో శ్రీకృష్ణావతారంలో లోక కళ్యాణార్థం కొండకు గోవులను రక్షించేందుకు వచ్చి అక్కడే కొండలో గోపాలస్వామిగా వెలసినాడని పురాణాలు చెబుతున్నాయి. కొండలో పకృతి అందాలతో పాటు పచ్చని ఎత్తైన చెట్లు, కొండలో నీటితో నిండిన కొలనులు, కనువిందు చేసే వాటర్ ఫాల్ భక్తులను. అలరించనున్నాయి. జిల్లాలుంటే కాక.ఇతర జిల్లా నుంచి కూడాభక్తులు తరలివస్తున్నారు. శుక్రవారం నుంచే కొండకు భక్తుల తాకిడి పెరిగింది. కొండకు రవాణా మార్గము లేనప్పటికీ అత్యంత కష్టమైనప్పటికీ వైభవంగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని భక్తులు వారోత్సవాల్లో విరివిగా పాల్గొనాలని ఆలయ ధర్మకర్త నందగోపా రెడ్డి. కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన సౌకర్యాలు కల్పించారు

## పదేళ్లుగా దారి సమస్య కోసం రైతులు ఎదురుచూపు



కలికిరి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

మండలంలోని పారపట్ల పంచాయతీ కురవపల్లెలో తమ పొలాలకు వెళ్లేందుకు దారి లేక ఆ సమస్య పరిష్కారం కోసం పదేళ్లుగా 20 రైతు కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. కురవపల్లె నుంచి బాహుదా నది వరకు వెళ్లే దారి పక్కన సుమారు 20 కుటుంబాల రైతులకు 60 ఎకరాల వరకు సాగు చేసే పంట భూమి ఉంది. ఆ భూమికి గత కొద్ది సంవత్సరాలుగా దారి ఉండేది. కానీ పదేళ్లుగా సర్వే నెంబరు 205, 206లో తమ సెటిల్‌మెంట్ భూమి అంటూ అదే గ్రామానికి చెందిన రైతులు వెంకటరామిరెడ్డి, సహదేవరెడ్డిలు దారికి అడ్డు పడుతూ దారికి అడ్డంగా రాళ్లు వేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత 2016లో అప్పటి సబ్‌కలెక్టర్‌కు దారి సమస్యపై రైతులు విన్నవించుకోగా రెవెన్యూ అదికారులు గ్రామాన్ని సందర్శించి దారికి గల భూమికి నష్టపరిహారం చెల్లించి రైతులకు దారి చూపించాలని అప్పుడు సబ్ కలెక్టర్ ఆదేశాలు కూడా జారీ చేసినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి చూపించి రైతులను ఆదుకోవాల్సి ఉంది.

## కడప ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



కడప సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఒక్క రోజు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం కడప విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ నెల 2వ తేదీన దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం.. శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఉ.11.30 గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్నారు. ముఖ్యమంత్రితో పాటుతో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, ముఖ్య కార్య దర్శి ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్, సహాయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర రెడ్డి వున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, ఏఎస్పీ తుషార్ డూడీ, ప్రొద్దుటూరు, చంద్రగిరి ఎమ్మెల్యేలు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కడప నగరపాలక కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, జెడ్పిటిసి నరేన్ రామంజుల రెడ్డి ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉ.11.45 గంటలకు హెలికాప్టర్‌లో ఇడుపులపాయ ఎస్టేట్‌కు బయలుదేరి వెళ్లారు. కార్య క్రమంలో ఆర్డీవో ధర్మచంద్రా రెడ్డి, ఎయిర్ పోర్ట్ డిఎస్పీ పోతురాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కడప విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి వీడ్కోలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ఒక్కరోజు జిల్లా పర్యటనను ముగించుకుని శనివారం మధ్యాహ్నం 2.15 గంటలకు కడప విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్లారు. శనివారం మధ్యాహ్నం ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద.. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యా హ్నం 2.15 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుండి ప్రత్యేక విమానంలో మ. 2.20 గంటలకు విజయవాడకు బయలు దేరి వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటుతో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, ముఖ్య కార్యదర్శి ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్, సహాయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర రెడ్డి వున్నారు. ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, జిల్లా అదనపు ఎస్పీ తుషార్ డూడీ, అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, కడప నగర పాలక కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ఆర్డీవో ధర్మచంద్రా రెడ్డి, కడప డిఎస్పీ షరీఫ్ ఉన్నారు.

## మహోన్నత ప్రజాసేవకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి ఆకస్మికంగా మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయమని, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పలువురు వైసిపి కేంద్ర కార్యాలయంలో అద్భుత పథకాల రూపకర్త, రాష్ట్ర సంక్షేమం రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకస్మికంగా మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయ మని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో పలువురు వైసిపి రథసారథి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పలురకాల వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి కౌలు రైతులకు మేలు చేయాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకాలను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పలువురికి అందజేశారు. భవిష్యత్తులో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతిఒక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో తిరుగులేదని అన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా పరిశీలించండి

### కలెక్టర్ గిరీషా పిఎస్

IVలో

# తండ్రికి తనయుడి నివాళి

వేంపల్లె సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఇడుపులపాయలోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా మధ్యాహ్నం సమయంలో వైఎస్ఆర్ ఘాట్ వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చేరుకున్నారు. సీఎం సతీమణి వైఎస్ భారతి, తల్లి వియమ్మ, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ప్రార్థనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటి ఛైర్మన్ జఖియాఖానం, ఎమ్మెల్సీలు గోవిందురెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రవీంద్రనాథరెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, సుధాకర్ బాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఏపీఎస్ఆర్‌టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మన్ పి.శివప్రసాద్‌రెడ్డి, వైఎస్ఆర్



సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. జిల్లా కలెక్టరు వి.విజయ రామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ట్రైనీ కలెక్టరు మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వెంకటేశులు, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

### - వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళి అర్పించిన షర్మిళ



వేంపల్లె సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

తెలుగు ప్రజల గుండెల్లో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిళ పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయకు ఆమె వచ్చారు. తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ సమాధికి పూల మాలలు వేసి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోలే రన్నారు. వైఎస్ఆర్ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. రైతు లేనిదే భవిష్యత్తు లేదని జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి, కాలువలకు నీళ్లిచ్చి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన వైఎస్ఆర్ రైతు పక్షపాతి అని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుల పట్ల తమకున్న ప్రేమ ఏమిటో చూపించాడన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసిన మహ నీయుడు వైఎస్ఆర్ అని ఆమె అన్నారు. వైఎస్ఆర్ లేరన్న మాట జీర్ణించుకోలేక 700మంది చనిపోయారని, వారి ప్రాణత్యాగం వైఎస్ఆర్ బిడ్డ ఎన్నటికీ మరిచి పోదని ఆమె తెలిపారు.

**కెసిఆర్ అవినీతి పాలన అంతం కావాలి**

తెలంగాణలో కేసీఆర్ అవినీతి పాలన అంతం కావాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిళ అన్నారు. ఈ విషయమై సోనియా, రాహుల్‌గాంధీలను కలిసి సుదీర్ఘంగా చర్చించినట్లు ఆమె వెల్లడించారు. అధికారంలో ఉండి ఇచ్చిన మాటలను కేసీఆర్ నిలబెట్టుకోలేదని తెలిపారు.

## వైసిపి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

### డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

కడప సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే మహిళలకు పెద్ద పీఠ వేసి వారి అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తూ సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా..48/1 వ డివిజన్ రామరాజుపల్లి, సచివాలయం-2లోని లోహియానగర్, బుడగజంగం కాలనీవద్ద పలు ప్రాంతాలలో పర్యటన. స్థానిక 48/1 వ డివిజన్ రామరాజుపల్లి, సచివాల యం-2 లోని లోహియా నగర్, బుడగజంగం కాలనీ పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. శనివారం స్థానిక 48/1 డివిజన్ కార్పొరేటర్ మసీమ బాబు ఇంఛార్జి ఆధ్వర్యంలో సచివాలయం-2 పరిధిలోని ఎం.రామరాజుపల్లి, సచివా లయం-2 లోని లోహియా నగర్ , బుడగజంగం కాలనీ పలు వీధులు, ప్రాంతా లలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరి గింది. తొలుత బుడగజంగం కాలనీ వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. 48/1 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఇంచార్జి టిటిడి బోర్డు మెంబెర్ మసీమ బాబు, కాలనీవాసులు గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమానికి అంజాద్ బాషాకు ఘనంగా స్వాగ తం పలికారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందు తున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం



చేసిన బుక్ లెట్‌ను అందజేశారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమం లో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ ఇంఛార్జి టిటిడి బోర్డు మెంబెర్ మసీమ బాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షిఫీ, వైకాపా నాయకులు అప్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, అహమ్మద్, పస్తం అంజి, పెద్దిరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, పవర్ అల్తాఫ్, సయ్యద్ హజరత్ పీరాన్ మున్నా, రహీం, శ్రీరాములు, శివారెడ్డి, రాజు, హరూన్ బాబు, రఘునాథరెడ్డి, మనోజ్ కుమార్, నాయకురాళ్లు టి.వి సుబ్బమ్మ, స్వర్ణలత, నారాయణమ్మ, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రదాత

# తెలుగు ప్రజల గుండెచప్పుడు వైయస్ఆర్

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

తెలుగు ప్రజల గుండె చప్పుడు మహానేత వైఎస్ఆర్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 14 వ వర్ధంతి సందర్భంగా శనివారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయం, బస్ స్టాండ్ సర్కిల్‌లలోని వైఎస్ఆర్ విగ్రహాలకు శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూసంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ, అభివృద్దిని పరుగులు పెట్టిస్తూ రామరాజ్యాన్ని తలపించేలా వైఎస్ఆర్ పాలన జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేయడమే కాకుండా,ఇవ్వని హామీలను కూడా ప్రజలకు అందించిన గొప్ప నేత గా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తన పాలనా కాలంలో వ్యవసాయం, ఇరిగేషన్, ప్రజారోగ్యం, విద్యా రంగాలకు పెద్దపీట వేసి ప్రజల హృదయాల్లో చిరంజీవి అయ్యారన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి ఎంతో మందిని ఆరోగ్యవంతులును చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లైస్ స్టేట్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, పిఆర్‌టియు క్రమశిక్షణా కమిటీ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస రాజు, బిసి సెల్ విజయభాస్కర్, కౌన్సిలర్లు ఆసిఫ్ అలీ ఖాన్, కొలిమి ఛాన్‌బాష, గౌస్ ఖాన్, అల్తాఫ్, జయన్న నాయక్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, నాయకులు ఫయాజ్ ఆహమ్మద్,నవరంగ్ నిస్సార్, పల్లా రమేష్, రియాజ్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్,నెలపాటి వెంకటేశ్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు

**రోగులకు పండ్లు పంపిణీ**

వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు అనంతరం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు సేవా కార్యక్రమాలు చేపట్టడంపై శ్రీకాంత్ రెడ్డి అభినందనలు తెలిపారు

## వాయుపుత్రం భజేహం... భజేహం...

- వైభవంగా గండి శ్రావణ మూడవ శనివారం ఉత్సవాలు
- ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి
- గండిక్షేత్రానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు



చక్రాయపేట, సెప్టెంబర్ 02ప్రభాతవార్త:

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం అంటూ భక్తులు గండిక్షేత్రానికి లక్షలాదిగా తరలివచ్చారు. శ్రావణమాసం మూడవ శనివారం కావడంతో జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లా నుండి కూడా భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నా రు. ఆలయ సహాయ కమిషనర్ ముకుంద రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి అయ్యంగార్, ఉపప్రధాన అర్చకులు రాజారమేష్ అయ్యంగార్, ఛైర్మెన్ పిను పోను రాఘువేంద్ర ప్రసాద్ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. గండిక్షేత్రం సర్వాంగసుందరంగా అలంకరించడంతో గండిక్షేత్రం భక్తులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం నుండి స్వామికి ప్రత్యేక పూజలతో ప్రత్యేక పూలు నాగవాళ్ళి దళాలతో స్వామిని అలంకరించారు. తెల్లవారుజామున నుండే స్వామిని ప్రత్యేక అలంకరణతో పాటు స్వామికి అభిషేకం, నైవేద్యం, ఆకుపూజ, కుంకు మార్చన, మహా మంగళహారతి జరిగాయి. భక్తులు స్నానం చేయడానికి స్నాన ఘట్టాలు ఏర్పాటుతో పాటు మహిళలకు ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బంది గండిక్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగ కుండా నిఘా కెమెరాలను సిపిఐ గోవిందరెడ్డి ఏర్పాటు చేసి భద్రత పెంచారు. భక్తుల ఆరోగ్యపరంగా చక్రాయపేట వైద్యులు మెడికల్ క్యాంప్

## పవన్‌కళ్యాణ్ ఆశయాల సాధనే లక్ష్యంగా సేవలు

### మహా రక్తదాన శిబిరంలో జనసేన నేత శ్రీనివాసరాజు

### రికార్డు స్థాయిలో 160 మంది జనసైనికుల రక్తదానం



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

జనసేనాని పవన్‌కళ్యాణ్ ఆశయాల సాధన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. శనివారం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్‌కళ్యాణ్‌కు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఇవ్వాలని ఉదయగిరి ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మన్నూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మహారక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 160 మంది జనసైనికులు పాల్గొని రక్తదానాన్ని చేశారు. జనసైనికులకు గాజు గ్లాసు గుర్తుతో ఉన్న టీషర్టులను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికుల కోసం ఒక్కరోజు వేతనాన్ని పార్టీకి విరాళంగా ప్రకటించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్క జనసైనికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. సామాన్య ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో సైకో ప్రజాప్రతినిధులు పంచభూతాలను వదలకుండా నాశనం చేస్తున్నారన్నారు. సహజ సంపదను దోచుకుంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. అధికారంలో లేకపోయినా పదేళ్లుగా పవన్‌కళ్యాణ్ నిస్వార్థంగా, సేవకుడిగా ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని పని చేస్తా మన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, జనసేన అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో డాక్టర్ బాలరాజు, బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ సాయిలోకేష్, సింగంశెట్టి నరేంద్ర, శివరామరాజు, కత్తి సుబ్బరాయుడు, శంకర్, విష్ణు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజాసేవకుడు పవన్‌కళ్యాణ్

### అధికారం లేకపోయినా ప్రజల పక్షాన సేవకునిగా

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

అధికారం లేకపోయినా ప్రజల పక్షాన సేవకునిగా పనిచేస్తున్న పవన్‌కళ్యాణ్ నిస్వార్థ ప్రజాసేవకుడు అని జనసేన పార్లమెంట్ కన్వీనర్ ముఖరంచంద్, నియోజక వర్గ నేత అతికారి దినేష్, పార్టీ అధికార ప్రతినిధి కీర్తన అన్నారు. శనివారం తిరుపతి రోడ్డులోని జనసేన కార్యాలయంలో పవన్‌కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని భారీకేక్‌ను వారు కట్ చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. పోరుమామిళ్ల సమీపంలోని వివేకానంద సేవా ఆశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ పంతులు, జనసేన నేత రాకాల రామయ్య, శ్రీను పాల్గొన్నారు. అంతకుముందు పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకట రమణ సూచన మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

## సమస్య వెంటే పరిష్కారం... ఆలోచింపచేయండి

వైవీయూ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ప్రతి సమస్యకు పరిష్కారం దాని వెంటే ఉంటుందని ఓపిక సహనంతో ప్రయత్నిస్తే జీవితం ఆహ్లాదకరంగా సాగుతుందని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. వై వి యు మనో విజ్ఞాన శాఖ, అడ్వాన్స్డ్ సైకలాజికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎపిఏఐ) సంయుక్త ఆధ్వర్యంలో " ఆత్మహత్యల నివారణలో మానసిక నిపుణులు" పై రెండు రోజుల కార్యశాల శిక్షణ కన్వీనర్ సహ ఆచార్యులు డా.కె. లలిత, కో కన్వీనర్ డాక్టర్ వి లాజర్ నిర్వహణలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ రైతులు రైతులు ఒక ఏడాది పంట చేతికి రాక నష్టం కలిగిన నిరుత్సాహ పడక మళ్ళీ మళ్ళీ పంట సాగు చేస్తూ ఆశావహ దృక్పథంతో జీవిస్తున్నారని కానీ నేటి విద్యార్థులు కొంతమంది ఆత్మహత్యలు చేసుకుని అర్ధాంతరంగా తరువు చాలించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. గడచిన రెండేళ్లలో విద్యార్థుల ఆత్మహత్యల సంఖ్య పెరగడం బాధాకరమన్నారు. కష్టపడే తత్వం అలవర్చు కుంటే ఎంత జటిల సమస్యకైనా పరిష్కారం కనుగొన వచ్చు అన్నారు. చిన్న చిన్న విషయాలకు నిరుత్సాహ పడిఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు

## పవన్‌కళ్యాన్‌ను ముఖ్యమంత్రిని చేయడమే జనసైనికుల లక్ష్యం

ప్రొద్దుటూరుఅర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



రోబోవు ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ ను ముఖ్య మంత్రిగా చేయడంమే మా లక్ష్యం అని జనసేనపార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జనసేన పార్టీ కార్యా లయంలో అల్లం చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం మాదాసు మురళీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు కార్యక్రమంలో కులమతలకు అతీతంగా పాల్గొని జరుపు కున్నామని రాబోవు ఎన్నికల్లో కుడా పోరాడి జన సేన పార్టీ అధికారంలో వచ్చి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూసేవరకు పోరాటాన్ని అప వద్దని కోరారు. ఈ రాక్షసపాలన సంహరించి స్వచ్ఛపాలన అందించే వాడు ఒక పవన్ కళ్యాణ్ మాత్రమే అన్నారు.అనంతరం కేకు కట్ చేసి ఒకరినొక్కరకి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కట్టా నాగేంద్ర, పసుపుల విష్ణు, రవీంద్ర, వీర రాఘవా,దేవేంద్ర, వంకదారా మంజునాద్, సాయి వంశీ, సాయి తేజ, అరిగేల చందు పాలెం శ్రీహరి, గంగిశెట్టి వర్షిత్, చాటకొండు చరణ్, విశ్వనాథం జగన్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రదాత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

ప్రొద్దుటూరు రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అన్నీ రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరిగాయని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాల్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి 14 వ వర్ధంతి సందర్భంగా పాలాభిషేకం చేసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య ప్రదాత గానే కాదు పేదల పాలిట పెన్నిధి రైతుల ఆరాధ్య దైవం ఎంతో మంది నాయకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఏకైక నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని ఆయన కొని యాడారు.

## తెలుగువారి మనసులో పదిలంగా ఉన్న వైయస్ఆర్

రాజుపాళెం ,సెప్టంబర్02,ప్రభాతవార్త.



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా మన మధ్యన లేకపోయినా ప్రతి తెలుగువాడి మనసులో పదిలంగా ఉన్నారని, మరుపురాని మనిషిగా ఆయన చేసిన ప్రజాసేవతో ప్రతిమనిషి గుండెల్లో స్థానం సంపాధించుకొని మరుపురాణి మహనీయుడైనాడని మాజీ మార్కెట్‌యార్డు వైస్ చేర్మెన్ దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి అన్నారు.వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం కొర్రపాడు గ్రామంలోని వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సూర్యనారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

నేటి నుండి ఐదు రోజులు పాటు లక్కిరెడ్డిపల్లె మండలంలోని పాలెం గొల్లపల్లె , బి యర్రగుడి, కస్తూరిరాజుగారి పల్లె, మద్దిరేవుల, కాకులవరం గ్రామాలలో నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంను మండలంలోని ప్రజా ప్రతినిధులు , మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ,జెడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు హాజరుకానున్నట్లు వారు తెలియజేశారు. 3వ తేదీన పాలెంగొల్లపల్లె, 4వ తేదీన బి ఎర్రగుడి, 5 వ తేదీన కస్తూరి రాజు గారి పల్లె, 6 వ తేదీన మద్దిరేవుల, 7వ తేదీన కాకులవరం గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పక హాజరు అయ్యి విజయవంతం చేయాలని కోరారు.

## భక్తులకు అన్నదానం

వేంపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :

వేంపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్, రాయచోటి బైపాస్ రోడ్డులో గండికి నడిచి వెళ్లే భక్తులకు శనివారం అన్నదానం నిర్వహించారు. బుసిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, భార్య కుమారి, కుమారుడు శివలు భక్తులకు అన్నదానం చేశారు. ఆయా మండలాల నుండి గండికి వెళ్లే భక్తులు భోజనం తిన్నారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి సాంబశివారెడ్డి, బి.బ్రహ్మానందరెడ్డి, మాధవరెడ్డి, చిన్నరెడ్డి, రాజాగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటునమోదు కావాలి : ప్రత్యేక కలెక్టర్

రాజుపాళెం,సెప్టంబర్ 02,ప్రభాతవార్త.

అర్హత ఉన్న ప్రతిఒక్కరి ఓటు నమోదు చేయాలని,ఎటువంటి పరిస్థితులలో ఓటు నమోదు కాలేదని పిర్యాదులు ఉండరాదని,అనర్హులు,మరణించినవారి ఓట్లు ఓటర్ల జాబితాలో తొలగించాలని ప్రత్యేక కలెక్టర్ రామ్మోహన్ తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం ఓటర్ల నమోదు పక్రియ ఎలా జరుగు తున్నదని అర్హులైనవారి ఓటు నమోదు అయినదిలేనిది,గ్రామంలోని కొన్ని ఇళ్ళను ఎంచుకొని ఓటర్ల జాబితాలో పేర్లను ఆయన పరిశీలించారు. కొర్రపాడు, చిన్నజొన్నారం, అర్కటవేముల,వెల్లాల గ్రామలలో తాసిల్దార్ ఇందిరరాణి,విఆర్ఓ అశోక్,అశోక్‌రెడ్డిలతో కలిసి మండల వ్యాప్తంగా ఆయన పర్యటించారు. దీంతో పాటు పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించారు. బియల్‌ఓలు, సూపర్‌వైజర్‌లు, ఆయాగ్రామల విఆర్‌ఓలు,గ్రామసచివాలయాల అధికారులు పాల్గోన్నారు.

## వెల్లాలలో శ్రావణమాస శనివారం ప్రత్యేక పూజలు

రాజుపాళెం,సెప్టంబర్02,ప్రభాతవార్త.



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రావణమాసం మూడవ శనివారం శ్రీసంజీవరాయస్వామికి,శ్రీచెన్నకేశవస్వామికి,శ్రీభీమలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆలయాలకు భక్తులు పెద్దసంఖ్యలోపోటెత్తారు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఇఓ నరసయ్య,మాజీ చేర్మేన్ కానాల విజయలక్ష్మీల అద్వర్యంలో మూలవిరాట్ శ్రీచెన్నకేశవస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా గ్రామోత్సవం క్షేత్రంలోని మాడవీధుల్లో వైభవంగా భజనలు, కీర్తనలు ఆలపిస్తూ భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బలరామిరెడ్డి,సీనియర్ అసిస్టంట్ రామ్మోహన్, వేదపండితులు మాధవాచ్చార్యులు తదితరులు పాల్గోన్నారు.

## ఓటర్ల నమోదును పరిశీలించిన ఆర్‌ఓఆర్

దువ్వూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



మండలంలో జరుగుతున్న ఓటర్ల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మైదుకూరు నియోజకవర్గం ఆర్ఓ ఆర్, డిప్యూటీ కలెక్టర్ నరసింహులు శనివారం పరిశీలించారు. ఆయన దువ్వూరులోని పుల్లయ్యవీధి, కామనూరు రోడ్డు తదితర వీధుల్లో బీఎల్ఓలతో వెళ్లి ఓటర్ల నమోదు, 18 సంవత్సరాలు నిండిన వారు, చనిపోయిన వారి వివరాలు తొలగించారా అని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదు, తీసివేతలు, మళ్లించిన వారి పేర్లు, మరణించిన వారి పేర్లు తొలగించాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఆర్ఐ జాన్సన్ బీఎల్‌వో ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళి

దువ్వూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండలంలో పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టి ఘనంగా నివాళులు అర్పించారు. దువ్వూరులో కాయ గూరల రామయ్య, వెంకటరాముడు ఆద్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెంద్రా యుడు, ఎంపీటీసీ పద్మనాభరెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అలాగే టిఫిన్ బాక్సులు కూడా పంపిణీ చేశారు. దువ్వూరులోని 3రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలో అన్ని చోట్ల వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

## అభివృద్ధి బాటలో రాష్ట్రషం..

– వైఎస్ఆర్‌టీయూసీ నేత నాగరాజు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతుంది. అభివృద్ధి జరుగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్ఆర్‌టీయూసీ నగర అధ్యక్షులు ఎ1 అంబులెన్స్ నాగరాజు అన్నారు. సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారని కొని యాడారు. చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు చూసి ఓర్వలేక తెలుగుదేశం నాయకులు జగన్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. తన తండ్రి వైఎస్ఆర్ జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారని గుర్తు చేశారు. పెండింగ్ ప్రాజెక్టులను చంద్రబాబు విస్మరించారని పేర్కొన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశారని, వ్యవసాయ భూములకు సాగునీరు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో డా.వారణాసి ప్రతాపరెడ్డి, వైకాపా వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.శివ నాయక్, జిల్లా యువజన కార్యదర్శి పస్తం అంజి పాల్గొన్నారు.

## ఘనంగా హరికృష్ణ జయంతి

– వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



నందమూరి హరికృష్ణ జయంతి శుభ సందర్భంగా శనివారం కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు పిల్లలకు స్వీట్లు, మిఠాయిలు, చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, 26వ డివిజన్ ఇన్‌ఛార్జి గాజులపల్లె రాఘవ, తెలుగు యువత జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, కడప జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పెనుబాల ప్రేమ్‌కుమార్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మలకు ప్రతిరూపం మేరీ మాత

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



పిల్లలను ఎలా పెంచాలని, వారికి విద్యాబుద్ధులు వినయ విధేయతలు ఎలా నేర్పించాలని వారు యుక్త వయసులో ఎదుటి వారికి ఎలా తోడ్పడాలనో మరియ తల్లి ద్వారా తెలుసుకోవాలని, మేత్రాసన కోశాధికారి రెవ ఫాదర్ దేవదాసు, రామాపురం విచారణ గురువులు రెవ ఫాదర్ సీహెచ్ జాన్సన్ అన్నారు. కడప అపోస్తలిక పాలనాధికారి మోస్ట్ రెవ బిషప్ డా.గాలిబాలి తండ్రి ఆదేశాల మేరకు ఆరోగ్యమాత ఉత్సవాలలో భాగంగా 5వ రోజు దేవదాస్ దివ్యబలి పూజను సమర్పించగా సీహెచ్ జాన్సన్, మేరీ మాత దివ్య సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్ననాటి నుంచి సన్మార్గంలో నడిపించగలిగినప్పుడే సమాజం ప్రేమ, శాంతి, కరుణ దయ, మొదలైన లక్షణాల ద్వారా మొత్తం మార్పు చెందుతుందని, ప్రేమ ఉన్నచోట ద్వేషం కోసం అసూయ ఉండదని, అవి లేని సమాజం దేవుని రాజ్యాన్ని సూచిస్తాయన్నారు. చర్చికి వచ్చే విశ్వాసులకు శుద్దినీటిని ఏడాది పొడవునా అందిస్తున్నారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు

మైదుకూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు శనివారం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరులో ఘనంగా నిర్వహించారు. అనంతరము ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రధాత, రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోయా అన్నారు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక రాజశేఖర్ రెడ్డి అన్నారు, అనంతరం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి, పల్లపోతుల కిరణ్మయి, లక్ష్మయ్య తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప వ్యాప్తంగా పవన్‌కళ్యాన్ పుట్టినరోజు వేడుకలు

వైవీయూ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



కడప జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కడప జనసేన పార్టీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా మొదట నగరంలోని అప్సర థియేటర్ సర్కిల్లో భవన నిర్మాణ కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేశారు సుంకర శ్రీనివాస్‌తో పాటు జనసైనికులందరు భవన నిర్మాణ కారికులతో, అక్కడే భోజనం చేశారు అక్కడి నుంచి, బైక్ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్లో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి అక్కడే భారీ కేక్ కటింగ్ చేయబడింది, దాని తనంతరం, జనసేన పార్టీ ఆఫీస్‌లో దాదాపుగా 60 మంది జనసైనికులు రక్త దానం చేయడం జరిగింది, ఈ రక్తదానంలో స్వయంగా పాల్గొని రక్తదానం చేసిన జనసేన కడప అసెంబ్లీ ఇన్చార్జి సుంకర శ్రీనివాస్, పవన్ కళ్యాణ్ అభి మానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు, ఈ సందర్భంగా సుంకర శ్రీని వాస్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు, ఆయురా రోగ్యాలతో ఉండాలని, రాబోయే 2024 ఎన్నికల్లో ఆయన సీఎం స్థానంలో కూర్చోబెడ తామని అన్నారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల జనసేన పార్టీ బలపడుతుందని, రోజురోజుకు జనాలలో అభిమానం పెరుగుతుందని, అన్నారు. కార్యక్రమంలో మాజీ కడప జిల్లా జనసేన సేవాదళ్ కో-ఆర్డినేటర్ పంద్రా రంజిత్‌కుమార్, మాలె శివ, పత్తివిస్సు, గజ్జల సాయి, స్వరూప్, చార్లెస్, దేవకుమార్, శేషు రాయల్, చిన్నా, నాగరాజు, వినయ్, బాలునాయక్ , వంశీకృష్ణ, లోకేష్, కన్నా, మల్లి పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

ప్రొద్దుటూరు రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం నివాళులు అర్పించడానికి వైఎస్ఆర్ జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఇడుపులపాయ హెలిపాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్‌ని ఆప్యాయంగా పలకరించి పలు అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు.

## 'ఘనంగా మన్సూర్ అలీఖాన్ జన్మదిన వేడుకలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



ప్రముఖ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసీంఖాన్ తనయుడు చాందిబీ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ విద్యాసాధన గ్రూప్ ఆఫ్ కాలేజెస్ కరస్పాండెంట్ పఠాన్ మన్సూర్ అలీఖాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం నగరంలోని పలుచోట్ల సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్‌లు చేశారు. ఉదయం నుంచి ఆధరణ షెల్టర్‌లో అల్పాహారం, అల్మాస్‌పేటలోని అఖిల్ మోటార్స్‌లో జమీల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్సూర్ అలీఖాన్ కుటుంబం సమాజంలో పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోందని తెలిపారు. కరోనా సమయంలో అన్నం ప్యాకెట్లు పంపిణీ, నిత్యావసర కిట్ల పంపిణీ, పేద విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందన్నారు. మన్సూర్ అలీఖాన్ రాబోవు రోజుల్లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సర్కిల్‌లో హరికృష్ణకు ఘన నివాళి


కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



సినీ నటుడిగా రాష్ట్ర మాజీ మంత్రిగా మాజీ రాజ్యసభ సభ్యుడిగా స్వర్గీయ నందమరి హరికృష్ణ సేవలు అభినందనీయమని నందమూరి వంశ అభిమాని షాప్ మాజీ డైరెక్టర్ అల్‌హజ్ ఎస్.సుభాన్ బాషా అన్నారు. శనివారం ఉదయం స్వర్గీయ నందమూరి హరికృష్ణ జయంతి కార్యక్రమం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సుభాన్ బాషా వారి కార్యాలయంలో జరిగింది. ముందుగా హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుభాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగు ప్రజలు స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులను ఆయన ఎంతో గౌరవించేవారని సుభాన్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పి.విజయకుమార్, అబ్దుల్ రాయల్ కరీముల్లా, రియాజ్ అలీ, ముబారక్, రఫీ, శీను, సయ్యద్, గౌస్‌పీర్, షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 'టీటీడీ బోర్డు మెంబరుగా నియమించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా తనను నియమించినందుకు ప్రియతమ ముఖ్యమంత్రి, మా నాయకుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞత లు తెలియజేస్తున్నానని టీటీడీ బోర్డు మెంబర్ రాచపల్లి వెంకట సుబ్బారెడ్డి (మాసీమ బాబు) అన్నారు. పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని అందుకు నిదర్శనం నేనే అని తెలిపారు. నిజంగా కష్టపడే వారికి మంచి గౌరవం ఉంటుందని కొద్దిగా నిదానం కావచ్చన్నారు. ఈ సభ్యత్వం తమకు దక్కిందంటే ప్రజలందరీ సహకారం పార్టీకి నేను సేవలు చేసిన గుర్తింపే ప్రధాన కారణ మన్నారు. ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని పార్టీని నమ్ముకొని పని చేయాలన్నారు.

## 'ఆంధ్ర ప్రజల ఆశాజ్యోతి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



ఆంధ్ర ప్రజల ఆశాజ్యోతి, మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఆయన మరణం ఆంధ్రా ప్రజలకు తీరని లోటని భవన నిర్మాణ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షుడు కె.ఎల్లారెడ్డి అన్నారు. శనివారం ఉదయం వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక చిన్నచౌకు పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, మిత్రులు, శ్రేయోభిలాషులు శివ, ప్రసాద్, రాజా, వేమారెడ్డి, సుబ్బరాయుడు, మహేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నల్సాపథకం 2015పై న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

కడప నగరం అప్సరా సర్కిల్, మాచుపల్లి బస్టాండు ఆటో స్టాండ్ వద్ద శనివారం నల్సా (అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవలు) పథకం 2015, ఈశ్రమ్ కార్డుల గురించి, భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి వైఎస్ఆర్ బీమా నమోదు, ఆయుస్మాన్, భారత్, పీఎం శ్వనిది తదితర అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సును అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. పై అంశాలపై కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సహాయ కార్మిక కమిషనర్, కడప సహాయ కార్మిక అధికారులు శ్రీనివాసరెడ్డి, ఎన్జీవోలు సురేష్, సహాయం, జిలానీ బాషా, పారా లీగల్ వాలంటీర్లు మరియు భవన నిర్మాణ కార్మికులు, ఇళ్లలో పనిచేసేవారు, వ్యవసాయ కూలీలు, సామాన్య వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు సంపాదను పార్టీకి ఇద్దాం : అధికారి దినేష్

వీరబల్లి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని జనసైనికులు తమ ఒక్కరోజు సంపాదనను జనసేన పార్టీకి ఇచ్చి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద జనసేన మండల నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట జనసేన నాయకులు అతిగారి దినేష్, జనసేన రాష్ట్ర కార్యదర్శి ముకరం చాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరు ముందుగా బస్టాండ్ కూడలి వద్ద బర్త్ డే కేక్ కట్ చేసి జనసేనకులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా అతిగారి దినేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనసైనికులు అందరూ తమ ఒక్కరోజు సంపాదనంతా జనసేన ని పుట్టిన రోజు సందర్భంగా పార్టీకే ఇవ్వాలని తెలిపారు. అలా చేస్తే పార్టీ అభివృద్ధికి దోహద పడ్డవారు అవుతారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతాడని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా జనసేనకు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు వెంకటేష్, శ్రీనివాస్, జయరామయ్య, అనిల్ కుమార్, కిషోర్ శేషు, సూరి, ఆర్కే,విజయ్, వెంకటరమణ, సిద్ధ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల దాత జగనన్న : ఎంపిపి

వీరబల్లి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



రాష్ట్రంలో జగనన్న పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాల దాతగా నిలిచాడని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం దివంగత నేత రైతు బాంధవుడు పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గుర్రప్ప గారి పల్లె, మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి నందు వెలసిన రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పలువురు సర్పంచులు ఎంపీపీ నాయకులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగనన్న కూడా తండ్రికి తగ్గ తనయుడిగా పరిపాలన సాగించడమే కాకుండా ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారన్నారు.అనంతరం నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ మల్లేశ్వరి, వైసిపి సీనియర్ నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి, మండలంలోని 12 గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో భాగంగా చెప్పిన మాట మీదనే ప్రతి సంవత్సరం 250 రూపాయలు చొప్పున పెంచుతూ నేటికి రూ.2750 చేశారన్నారు. కార్యక్రమంలో అన్ని పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

## 104 కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి కొండయ్య

వీరబల్లి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని 140 వైద్య సేవలను జిల్లా వైద్యాధికారి యన్.కొండయ్య శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంను పరిశీలించినారు. మందుల నాణ్యత పరిశీలన చేసారు గర్భిణీ, మరియు బాలింతల రికార్డులను పరిశీలన చేసారు. యాప్ అర్ యస్ గురించి ఆరా తీశారు. కంటి వెలుగు గురించి సూచనలు ఇవ్వడం జరిగింది. సానిపాయ వి హెచ్ సి యొక్క రికార్డులు పరిశీలన చేసి సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో రియాజ్ డి.యస్.ఓ, విష్ణు వర్ధన్ రెడ్డి డి.యన్. యస్.యం. వీరబల్లి మండల వైద్యాధికారి జి.మనీష మరియు సూపరవైజర్ సరోజ , యం.ఎల్. హెచ్చి సరిత, ఏఎన్‌ఎం రాధ, ఎప్డిసి కోఆర్డినేటర్ స్వామి, డీఈవో మోహన్, ఆశాలు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బట్టల పంపిణీ

పోరుమామిళ్ల సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



పోరుమమిళ్ళ లోని ఎంఎల్‌సి డీసీ గోవింద రెడ్డి స్వగృహంలో వైఎస్ రాజ శేఖర్ రెడ్డి 14వ వర్ధంతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బట్టలు పండ్లు పంపిణీ చేశారు అనంతరం డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మరోమారు జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని ప్రతి పక్ష నాయకులు అది జీర్ణించుకోలేక నానమాటలు మాట్లాడు తున్నారని ఆయన అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆయన పథకాలు ప్రజలకు స్తిర స్తాయిగా నిలిచాయన్నారు ఆ పథకాలు నేడు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారు ఆయన లాగా ఈయనకు పెరు వస్తుంది అని ప్రతిపక్షాలు ఓర్వలేక నాన మాటలు మాట్లాడటం మంచిది కాదు అన్నారు కార్యక్రమంలో బాషా, రాజీవ్ బాషా,రమణారెడ్డి, అల్లా,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన వైసిపి నాయకులు

ప్రొద్దుటూరుఅర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కౌన్సిలర్ మీగడ దీప్తి భర్త వైసీపీ నాయకుడు మీగడ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్య కర్తలు ప్రజలు స్థానిక నాగేంద్ర నగర్‌లోని వైయస్సార్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ద్వార్షల సుధాకర్ రెడ్డి, మునైయ్య ఆచారి, ఓబుల విశ్వనాథరెడ్డి, రాచమల్లు విగ్నేశ్వర్ రెడ్డి, దాస్ పాల్గొన్నారు.

## వైయస్సార్ 14వ వర్ధంతి

లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని , అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షుడు సమరసింహా రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ కొనియాడారు. వైయస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మూడు రోడ్ల కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పం చులు వెంకట్ నారాయణరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య ,ఉపసర్పంచ్ రాజా రెడ్డి, సంజీవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ దుర్గయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ భాషా, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, వార్డు మెంబర్లు సైమన్, బసయ్య, తోటంశెట్టి వరుణ్‌కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు తోపిరెడ్డి గోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి, బండ్రెడ్డి శంకర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,చిన్న వెంకటరమణ, లక్ష్మిరెడ్డి, ఓబులేసు, సుబ్బయ్య, అశోక రాజు, శివ నారాయణ పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**కలికిరి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

కలికిరిలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వి.హరి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఈశ్వర్‌గౌడ్, కలికిరి మండలం ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, కలికిరి మండలం సచివాలయాల కన్వీనర్ రెడ్డప్ప, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, సహకార బ్యాంక్ ఛైర్మన్ నల్లారి శేఖర్‌రెడ్డి, నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, మైనార్టీ నాయకులు హనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎస్‌ఎం గ్రూప్ సభ్యులకు రూ.2లక్షలు ప్రమాద బీమా

### – మైనార్టీ నాయకుడు హనీఫ్



**కలికిరి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

హెచ్‌ఎస్‌ఎం గ్రూప్ సభ్యులుగా ఏర్పడిన ప్రతి ఒక్కరికీ ఎల్ఐసీ పథకం ద్వారా రూ.2లక్షల వరకు ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు కలికిరి మండలం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు హనీఫ్ అన్నారు. శనివారం కలికిరిలో హెచ్‌ఎస్‌ఎం గ్రూప్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలికిరి ఎంపీటీసీ బోగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి రోజు హెచ్‌ఎస్‌ఎం గ్రూప్ సభ్యుల సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందుకే హెచ్‌ఎస్‌ఎం గ్రూప్ సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హనీఫ్ మాట్లాడుతూ భవన కార్మికులందరూ ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సభ్యులకు బీమా పత్రాలను ఎల్ఐసీ ప్రతినిధులు హనీఫ్, ఎంపీటీసీలు పంపిణీ చేశారు.

## అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేకే మళ్లీ మా ఓటు



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మేము అడగగానే అన్ని సమస్యలు తీరుస్తున్నాడని మళ్లీ ఆయనకే మా ఓటు వేస్తామని పల్లెబాటలో ప్రజలు చెప్పడం విశేషం. శనివారం కోటకొండ, ఎగువ సుగాలితాండా పంచాయతీలలో సర్పంచులు తాళ్ల అరుణ చంద్రశేఖర్, ఎంపీటీసీ కవిత పద్మనాభరెడ్డి, శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా ప్రతినిదులు ఏమ్మా మా ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉందని అడిగినంతనే అయ్యా ఇంతకన్నా అభివృద్ధి చేసే ఎమ్మెల్యే మాకు దొరకడని హర్షధ్వానాలు మధ్య కొనియాడుతో ప్రశంసలతో ముంచెత్తారు. మళ్లీ మా నాయకుడికే మా ఓటని ఆనందంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్ మల్లికార్జున, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంట్ల సురేంద్ర, పద్మశాలీ సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, గంగిరెడ్డిపల్లి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, ఎంఈవో త్యాగరాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీచే వైఎస్ వర్ధంతి వేడుకలు



**మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బెంగుళూరు బస్టాండులో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు, పీలేరు నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో వైఎస్.వర్ధంతి వేడుకలుజరిగాయి. ఈసందర్భంగా ఆయన వైఎస్ రాష్ట్రాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.సురేంద్రరెడ్డి, మీనాకుమారి, ఎస్.మహబూబ్‌బీన్, ఎస్ఎం.రఫీ, చలపతి, ఖాసీం, అల్లాభక్షు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చెరువులో పడిన యువకుడు

### మృతదేహంను వెలికితీసిన అగ్నిమాపక అధికారులు

**కురబలకోట/మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**



మద్యంమత్తులో ఓ యువకుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. అగ్నిమాపక అధికారులు చెరువులో నుంచి మృతదేహంను వెలికితీశారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబలకోట మండలం అంగళ్లు పంచాయితీ రాజీవ్‌నగర్‌కు చెందిన లాలుసాబ్ కుమారుడు ఎస్.అరిఫుల్లా అలియాస్ హనీఫ్ (32) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య అస్మా, ఇద్దరు కుమార్తెలు వున్నారు. హనీఫ్ మద్యంకు బానిసైయ్యాడు. శుక్రవారం రాత్రి మద్యం సేవించి ఇంటిపక్కనే వున్న నల్లబయమ్మచెరువు వద్ద నడిచివస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ముదివేడు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. శనివారం ఉదయం అగ్నిమాపకశాఖ అధికారుల సాయంతో చెరువులో పడిన యువకుడిని వెలికితీయగా, అప్పటికే అతను మృతిచెందాడు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముదివేడు ఎస్ఐ మోబీన్‌తాజ్ పోలీసులు తెలిపారు.

## వైభవంగా శ్రావణ శనివారం పూజలు

### ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహాస్వామి

**మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**



స్వస్తిశ్రీ శోభకృత్ నామసంవత్సర నిజ శ్రావణ బహుళ తదియ మూడవ శనివారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో పూజలు వైభవంగా జరిగాయి. అనపగుట్ట సమీపంలోని శ్రీ అభయ లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం అభిషేకంపూజలు వైభవంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి అర్చనలు, పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. శ్రీవరాల ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వరాల ఆంజనేయస్వామికి 1008 వడలతో అలంకరణ చేశారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరాలు, అన్నదానాలు



**మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ స్వాతిల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. భవన నిర్మాణ కార్మికులతో సహపంక్తి భోజనం చేసి అన్నదానం నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రక్తదానశిబిరం నిర్వహించారు. అనంతరం ఎస్సి, ఎస్టి, బిసి హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, సనావుల్లా, రెడ్డెప్ప, గ్రానైట్‌బాబు,జగదీష్, లక్ష్మినారాయణ, గౌతం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఆర్ఆర్ జ్యువలరీస్ అధినేత రామాంజనేయులు ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలో యువకులు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణప్ప



**మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణప్ప పిలుపునిచ్చారు. శనివారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీ చెంచులక్ష్మి యానాదికాలనీలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరులో ఈనెల 17, 18వ తేదీల్లో మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు విచ్చేసి జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభల్లో పేదల సమస్యలపై చర్చించి మాట్లాడడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలుగా ఉన్న గిరిజనులు, దళితులు, మైనార్టీలు, వెనుకబడిన కులాల సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, గోపాల్, అనసూయ, రాధమ్మ, చంద్రమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్లు భవన నిర్మాణాలు పరిశీలించాలి

### డిపిఓ ధనలక్ష్మి



**కురబలకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

గ్రామాల్లో లేవుట్లు, భవన నిర్మాణాలు గ్రామసెక్రటరీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని డిపిఓ ధనలోక్ష్మి తెలిపారు. జీవిఐసి కళాశాలలో గ్రామ సెక్రటరీలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆమె పాల్గొని మాట్లాడారు. లేవుట్లు భవన నిర్మాణ పనులు నియమ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. జీవనశైలి పెంపొందించేందుకు మెడిటేషన్, స్వామిత్వ, డిఓఎం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డిఎల్‌పిఓ నాగరాజు, ఈఓఆర్‌డి అబ్దుల్ షూకూర్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## రామసముద్రంలో వైఎస్.వర్ధంతి వేడుకలు

**రామసముద్రం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల నాయకులు ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదరికానికి చేసిన సేవలను కొనియాడారు. వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, భాస్కర్‌గౌడు, కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, కోలా హరినాథ్‌రెడ్డి, రాధారెడ్డి, డి.ఆనంద, రెడ్డప్పనాయుడు, గెవెన్న, తిప్పరాజు, ఉదయశంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మహబూబ్‌బాషా, గంగాధర్‌నాయుడు, విశ్వనాథ్‌రెడ్డి, చరణ్, షంషీర్, రాజన్న, ఆజాద్, ఉస్మాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ కూలీలకు పాముకాటు

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

పట్టణశివారులోని అరోగ్యవరం వద్ద మెడికల్ కళాశాల పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు పాముకాటుకు గురైన సంఘటన శనివారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. ఒడిస్సా రాష్ట్రంకు చెందిన కబీఫలై (40), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజు (30), ఇతర కార్మికులతో పాటు మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మణ పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నారు. శనివారం ఉదయం వీరిద్దరు పాముకాటుకు గురైయ్యారు. గమనించిన తోటి కార్మికులు అతన్ని జిల్లా ఆస్పత్రికి తీసుకొచ్చి చికిత్సలు చేయిస్తున్నారు.

## కురబలకోటలో వైఎస్ఆర్ వర్ధంతి



**కురబలకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని శనివారం వైఎస్ఆర్ సిపి నాయకులు నిర్వహించారు. మండలంలోని తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను వైసిపి నాయకులు జడ్పిటిసి బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఎంపిటిసి గోపాలక్రిష్ణ, నాయకులు ఫజరుల్లా, సుబాన్, ఈశ్వర్‌రెడ్డి, గిరినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆలం, రాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజనపై గిరిజనులకు అవగాహన



**పీలేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకంపై గిరిజనులకు శనివారం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బుసులోము అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గిరిజనులు అధికంగా ఉన్న బండవంక, కోటపల్లె, ఎర్రంరెడ్డికుంటల్లో ఆయన పర్యటించి వారికి అవగాహన కల్పించారు. ఎస్సి, ఎస్టి, బిసిలకు కులవృత్తుల దారుల కోసం సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు శిక్షణ ఇచ్చి పడవుల తయారీ, బుట్టల, చేపవలలు తయారీకి దరఖాస్తులు చేసుకుంటే శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజనసమాఖ్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయకుమార్, రామాంజులు, మహేస్, ఆర్టీసి సహదేవ, జయ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో గట్టుమీదపల్లెకు రోడ్డు

### – పల్లెబాటతో తీరిన సమస్య

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలోని సుమారు 2వేల అడుగుల ఎత్తులో ఉన్న గట్టుమీదపల్లెకు తరతరాలుగా రోడ్డు సౌకర్యం లేదు. ఈ సమస్యపై స్థానిక ప్రజలు గత నాయకులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యం. ఈనెల 22న పల్లెబాట కార్యక్రమంలో గట్టుమీదపల్లె గ్రామస్థులు పల్లెకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమస్యను ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మీ, రఘునాథ్‌లు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుమారు రూ.2కోట్లతో రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. నాటి నుంచే నేటికీ శరవేగంగా అంత ఎత్తులోని రోడ్డు పనులు చేయడంపై స్థానిక ప్రజల ఆనందానికి అవధులు లేవు. ఎంతో మందిని ఎమ్మెల్యేలను చూశామని అయితే చెప్పిన వెంటనే రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి అండగా నిలిచి సదా రుణపడి ఉంటామని ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**కురబలకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిబుల్‌ఈకి చెందిన పూర్వ విద్యార్థల ఆత్మీక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి మనోభావాలను అందరితో పంచుకొన్నారు. ఇక్కడ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ, ప్రైవేటు పరిశోదనా రంగాల్లో రాణిస్తున్నారని ప్రస్తుత విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని రాణించాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథం అన్నారు. కళాశాలలో వారి తీపి జ్ఞాపకాలను అందరితో పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమాల్‌బాషా, ట్రిబుల్‌విభాగాదిపతి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



**సంబేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ తెలిపారు. శనివారం తిరుమలరాయి గుట్ట జగనన్న కాలనీలో ఇంటింటా తిరిగి, మురికి కాలువలు గుంటలలో లార్వా మరియు ఫీవర్ సర్వే నిర్వహించారు . నీటి నిలువలు లేకుండా చూడాలని తెలిపారు దోమల పెరగకుండా ఉండేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలియజేశారు లార్వాలను గుర్తించి నాశనం చేశారు దోమ కుడితే జ్వరాల బారిన ప్రతారని ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్. రామచంద్ర ఖాదరభాష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం జనసేన పార్టీ అధినేత పవన్‌స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజకీయంగా ప్రజాధరణ పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సురేష్, బండి మురళీకృష్ణ, జనసేన మండల నాయకులు ఎద్దుల నరసింహులు, రాజారెడ్డి, రఘు, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో వైఎస్ఆర్ వర్ధంతి

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో వైఎస్ఆర్ వర్ధంతిని శనివారం వైసిపి నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను వైసిపి నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, జడ్పిటిసి ప్రమీల రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకిపురంలో ఎమ్మెల్యేచే వైఎస్ఆర్ వర్ధంతి



**పీలేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నవరత్నాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతోందని తెలిపారు. అర్హులైన వారు ఉంటే పేర్లును నమోదు చేసుకొని సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బరోసా ఇచ్చారు. మొదట వాల్మీకిపురంలోని మార్కెట్‌యార్డు వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వైఎస్ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాథ్‌రెడ్డి, వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియాకు భయపడే వన్ ఎలక్షన్

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 02ప్రభాతవార్త:**



కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఇతర పార్టీలను సంప్రదించకుండానే జమిలి ఎన్నికలపై కమిటీ వేయడం చూస్తుంటే ఇండియా కూటమిని చూసి భాజపా వెన్నులో వణుకు పుట్టిందన్న విషయం పూర్తిగా అర్థమవుతుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రతినిధి అన్వర్ ఎద్దేవ చేశారు. ఈసందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో, ఇతర రాష్ట్రాల్లో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఏదో ఒక కొత్త నాటకానికి తెర తీయడం బిజెపి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, అందులో భాగంగానే మొన్న ప్రనకటించిన వంట గ్యాస్ సిలిండర్ దరల తగ్గింపు, నిన్న ప్రకటించిన జమిలి ఎన్నికలు అని ఆయన దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికలలో ఖచ్చితంగా బిజెపికి గుణపాఠం చెబుతారన్నారు. విపక్షాల ప్రమేయం లేకుండా జమిలీ ఎన్నికలపై కమిటీ వేయడం భాజపా నిరంకుశత్వానికి పరాకాష్ట అని ఆయన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇండియా కూటమి విజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జన హృదయనేతకు ఘనంగా నివాళి



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

నిరుపేదల పాలిట పెన్నిధి జన హృదయనేత దివంగత మాజజీ సీఎం వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని శనివారం వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ సర్కిల్‌లో మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆధ్వర్యంలో నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలనలో రైతుల ఉచిత విద్యుత్తు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, మహిళలకు సున్నా వడ్డీ, ఆరోగ్యశ్రీ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పలు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి తెలుగుజాతి మదిలో చిరస్మరణీయుడయ్యాడని కొనియాడారు. ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడుగా దేశంలోనే లేని సంక్షేమ పథకాలతో ప్రజల హృదయ నేతగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత ఎర్రగుండ్లపల్లె శివారెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్‌రెడ్డి మల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ పెద్ద శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సరోజమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం

**ఒంటిమిట్ట సెప్టెంబర్ 2 ప్రబాతవార్త:**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14 వర్ధంతి వేడుకలు ఒంటిమిట్టలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఒంటిమిట్ట చెరువు కట్ట పై వున్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాల వేసి నివాళులు ఆర్పించారు. మాజీ ముఖ్యమంత్రిరాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలుద్వారా ఆయన పేద ప్రజలు గుండెల్లో నిలిచిపోయారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, ఎంపిటిసి నారాయణరెడ్డి, సర్పంచ్‌వెంకటరెడ్డి, నాయకులు గురుమెహన్‌రాజు,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులరెడ్డి, నాయకులువెంకటశేషారెడ్డి,బాషా, సుబ్బారెడ్డి, జాకీర్, మస్తాన్, హబీబ్, మౌలాలి, రాజు పాల్గోన్నరు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలంలో గల అంగన్‌వాడీ హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో రమాదేవి తెలిపారు. అంగన్‌వాడీ సహాయ కార్యకర్తలు 11, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు 72, మినీ అంగన్‌వాడ కార్యకర్త పోస్టులు 2 ఉన్నాయన్నారు. అభ్యర్థులకు 1.7.23వ తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## నిమ్మనపల్లెలో పవన్ జన్మదిన వేడుకలు

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో పవన్‌జన్మదిన వేడుకులు జనసేన పార్టీ నాయకులు నిర్వహించారు. మదనపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గంగారపు రాందాస్‌చౌదరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు కళ్యాణ్, ప్రతాప్‌సింగ్, హాజీముల్లా, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మండెం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

చిన్నమండెం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



మండలంలోని దేవగుడిపల్లి గ్రామంలో జల్లా వాండ్లపల్లె సమీపంలో మాండవ్య నది ఒడ్డున వెలసిన మహమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామి దర్శనానికి 3వ శ్రావణ శనివారం భక్తులు పోటెత్తారు. స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొన్నారు.ప్రతి శనివారం ఇక్కడికి మండల వాసులే కాక వివిధ ప్రాంతాలనుండి భక్తులు వస్తారు.వారిచేత అర్చకులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి , తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదల ప్రజల గుండెచప్పుడు వైఎస్ఆర్

### వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



పేద ప్రజల గుండె చప్పుడు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ 14 వ వర్ధంతి సందర్భంగా గాలివీడు బస్టాండ్ కూడలిలో వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్సార్ చూపిన బాటలో సీఎం వైఎస్ జగన్ నడుస్తున్నారని గుర్తుకుచేశారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మనందరికీ దూరమై నేటికీ 14 ఏళ్లు గడిచినప్పటికీ నేటికి ఆయన ప్రతీ పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో చెరగని ముద్ర వేశారని ఆయన సేవలను కొనియాడారు.పేదలకు కుల, మత, పార్టీ, బేధం లేకుండా సంక్షేమ పాలన అందించారని కొనియాడారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగభూషణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు చిన్న రెడ్డి,కృష్ణవైసీపీ నాయకులు వేణుగోపాల్,బ్రహ్మానంద రెడ్డి,కరుణాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, నిజాముద్దీన్, సుబ్బారెడ్డి, గేట్ నాయుడు,నాగభూషణ్ నాయుడు,వినోద్ నాయుడు, సూరి పాల్గొన్నారు.

## మహనీయుని సేవలు మరువేనివి



బిమఠం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

పేదలపాలిటీ పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి మాటతప్పని మడమతిప్పని ప్రజల పక్షపాతీ దివంగత నేత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి సేవలు దశాబ్దాలు గడుస్తున్నా మరువలేమని మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని లింగాలదిన్నే పల్లె క్రాస్ రోడ్డులోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రిగా ఉన్న అనతి కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వారికే దక్కు తుందన్నారు. వారు అకాల మృతి చెందడంతో, తండ్రికి మించిన తనయుడిగా వారు నాలుగేళ్ల పాటు చెప్పినవి, చెప్పనవి ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఒక్కరేనని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండలంలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మరువరాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి

రామాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన రామాపు రంలో డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి 14వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వైస్సార్ విగ్రహలకు పూలమాలు వేసి నివాళులు అర్పిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలు గు ప్రజల గుండె చప్పుడు.. అపర భగీరథుడు, మహానేత వై. యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నేడు. సంక్షే మానికి కొత్త భాష్యం చెబుతూ.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ రామరాజ్యాన్ని తలపించింది ఆయన పాలన. ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేయడమే కాకుండా.. ఇవ్వని హామీలను కూడా ప్రజలకు అందించిన గొప్ప నేత. తన పాలనా కాలంలో వ్యవసాయం, ఇరిగేషన్, ప్రజారోగ్యం, విద్యా రంగాలకు పెద్దపీట వేసి ప్రజల హృదయాల్లో చిరంజీవి అయ్యారు వైఎస్సార్. ఆయన మరణించి 14 ఏళ్లు కావొస్తున్నా.. తెలుగు ప్రజల స్మృతిపథంలో మాత్రం ఇంకా నిలిచేవున్నారు. చిరునవ్వు, ప్రతి ఒక్కరిని పేరు పేరునా ' పలకరించే ఆ పిలుపు ఇంకా ప్రతి ధ్వనిస్తూనే వుంది అన్నారు. వారితో జడ్పీటీసి మాసన వెంకటరమణ, సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ అయోధ్యపురం నాగభూషన్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీధరరెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,వడ్డెర సంగం డైరెక్టర్ తిరుపతి ఆంజనేయులు,పెంచలరెడ్డి,వైస్ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి,రవిశంకర్ రెడ్డి, బాబు, శివశంకర్ ఎంపీటీసీ రేఖం నారాయణ, రఘు, అర్ల సుబ్బాయ్య, శంకర్ రెడ్డి, చలమారెడ్డి, నాగేంద్ర రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చెన్నారెడ్డి,రవి, హుసేన్,చెన్నారెడ్డి, ఇంతియాజ్, అయూబ్, జఫ్ఫార్,చిన్నరెడ్డి, కత్తిఫ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## జామియా మసీదు అధ్యక్షుడిగా హాజీ ముజీబ్

రైల్వేకోడూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు జామియా మసీదు అధ్యక్షులుగా హాజీ ముజీబ్‌ను ఎన్నుకొన్నట్లు మసీ దు మతపెద్దలు తెలిపారు. ముఖ్యంగా ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతం నందు పలురకాల ఇబ్బందులు ఉన్న నేపథ్యంతో ఎట్టకేలకు శుక్రవారం మతపెద్దలు హాజీ ముజీబ్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జామియా మసీదు నందు మతాధికారుల ఆదేశాల మేరకు తనను ఎన్నుకున్నట్లు హాజీ ముజీబ్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ప్రతిఒక్క ముస్లింలకు అండగా ఉండి అన్నివిధాల వారి అడుగుజాడల్లో పనిచేస్తామని ముజీబ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు



జమ్మలమడుగు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

జనసేన అధినేత ప్రముఖ సినీ హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు ఎదురుగా జనసేన జమ్మలమడుగు నాయకులు అల్లం సూర్య నారాయణ, నల్లంశెట్టి నాగార్జున ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 వసంతాల సినీ జీవితంలో 28 సినిమాలలో మాత్రమే నటించి తెలుగు రాష్ట్రాలలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్నా ఏకైక హీరో పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక స్పృహ కలిగిన పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి జనసేనానిగా అభిమానుల గుండెల్లోనే కాక ప్రముఖుల విమర్శకుల చేత సైతం కొనియాడబడుతున్న నాయకుడన్నారు. చివరగా 500 క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, వనం గురుకుమార్, హరి రాయల్, పవన్ రాయల్, కాటం రాయుడు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బలిజసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### వందమందికి పైగా రక్తదానం చేసిన పవన్‌కళ్యాణ్ అభిమానులు



బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ 53వ పుట్టినరోజు సందర్భంగా బద్వేల్ పట్టణంలోని బలిజ సేవా సంఘం కాపు రాక్స్ మరియు పలువురు అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డివి) కార్యదర్శి కొరపాటి సురేంద్ర సంఘం నాయకులు కొంకుల రమణ పెద్ది సుధాకర్ సింగంశెట్టి వెంకటసుబ్బయ్య నాగార్జున బిజెపి వెంకటేశ్వర్లు జనసేన నరసింహ యాదవ్ తో పాటు పలువురు మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని సుమారు 100 మందికి పైగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోష కరంగా ఉందన్నారు, గతంలో ఇప్పటివరకు బద్వేల్ పట్టణంలో ఇంత మంది పెద్ద ఎత్తున రక్తదానం చేసిన దాఖలాలే లేవు అన్నారు, ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆపద సమయంలో రక్తం దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి ఈ సమయంలో వందమందికి పైగా పవన్ అభిమానులు సహృదయంతో ముందుకు వచ్చి రక్తదానం చేపట్టడం ఆపదలో ఉన్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నరురాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించడం సంతోషంగా భావిస్తున్నామన్నారు, అందుకే ఆయన పుట్టినరోజు వేడుకలు పలువురు అభిమానుల మధ్య పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ జన్మదిన వేడుకల సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు, అనంతరం రక్తదాన శిబిరాన్ని దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్ దినేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ డాక్టర్ దినేష్, హర్షిత హాస్పిటల్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ గుర్రాల హరికృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించారు, రక్తదానం చేసిన వారికి పలువురికి పండ్లు అందజేయడంతో పాటు పలువురికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు అనంతరం మధ్యాహ్నం సుమారు 2,000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భారీగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో పెరుగు వెంకటయ్య రాము ఎల్ఐసి సుబ్బారావు చిన్ని సుబ్బారావు, కుప్పాల మురళి,బాశికాల శ్రీనివాసులు, వాయిలేటి సుమంత్,సుదీర్, తోపాటు పలువురు అభిమానులు, మహిళలు, బలిజ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలి

సంబేపల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి తిరిగి తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఆర్డీవో రంగస్వామి తెలిపారు శనివారం నారాయణరెడ్డి పల్లె గ్రామం ముదినేని వాండ్లపల్లి లో ఓటర్లతో కలిసి జాబితాను పరిశీలించారు. మరణించిన వారు ఒకే డోర్ నెంబర్ ఉన్నవారు జీరో డోర్ నెంబర్ ఉన్నవారు వివాహమైన వాళ్ళు ప్రతి ఒక్కరిని తొలగించి తప్పులు లేని ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు తొలగించిన ప్రతి ఓటుకు ఆధారాలు సేకరించి క్లైమ్ సిద్ధం చేయాలని తెలియజేశారు జరగబోయే ఎన్నికల నాటికి తప్పులు దొరలకుండా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వరి బాయ్ విఆర్ఓ ఈశ్వరయ్య రెవెన్యూ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ

రామాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



మండలంలోని నీలకంఠ రావుపేట గ్రామ సచివాలయంలో శనివారం ఉపాధి హామీ పనుల పైన సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ వారం రోజులు పాటు కూలీలు చేసిన పనులను పరిశీలించి ఆ పనులను గ్రామసభ ద్వారా ప్రజలకు వివరిస్తున్నామన్నారు. గ్రామంలో 111 పనులు జరిగాయని వాటికి సంబంధించిన రికార్డులను గ్రామ సభలో ప్రజల ఎదుట చదివి వినిపించడం జరిగింది అన్నారు. నీలకంఠరావుపేట గ్రామంలో 432 జాబ్ కార్డులు ఉండగా పనిచేసిన జాబ్ కార్డులు 336 ఉన్నాయని అన్నారు. 111 పనులు సంబంధించి 54 లక్షల 55, 756 పనులు జరిగాయన్నారు. అలాగే గ్రామంలో సిమెంట్ రోడ్డు గ్రామ సచివాలయం సంబంధించి రైతు భరోసా హెల్త్ సెంటర్ కు సంబంధించి రూ 22.17.250 రూపాయలు పనులు జరిగాయని పనులు జరిగాయి అన్నారు. కాంక్రీట్ 22 పనులు సంబంధించి రూ 119 8110 రూపాయలు పనులను. 2022 జులై 1 నుంచి జులై 31 వరకు పనులు జరిగాయి అన్నారు. గ్రామంలో ఆర్టికల్చర్ కింద రైతులు నాటిన చెట్లు సుమారు 20% చనిపోయారని వాటిని వెంటనే మళ్ళీ కొత్త చెట్లు ఏర్పాటు చేయాలని రైతులకు డిఆర్ఓ సూచించాడు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేంద్ర నాథ్ రెడ్డి .ఈసి శ్రీకాంత్ రెడ్డి .పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు పటాన్ అలీ ఖాన్. బాబు. టెక్నికల్ అసిస్టెంట్ బాబు. ఫీల్డ్ సిబ్బంది మహేష్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బాలికకు ఆర్థిక సహాయం

పుల్లంపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివే బాలికకు పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవాసంఘం వారు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హర్షవర్ధిని కాలేజి ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న విభిన్న ప్రతిభావంతుల సంఘం కోశాధికారి నరసింహులు 5 వేల రూపాయల నగదును ప్రిన్సిపల్ బాలాజికి అందజేసినట్లు వారు పంపిన ప్రకటనలో తెలిపారు. విద్యకు సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అన్నట్లు వారు తెలిపారు. ఈ సొమ్మును బుదారపు సతీష్ ఇవ్వడం జరిగిందని, ఆయనకు సంఘం నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు విభిన్నప్రతిభావంతుల సంఘంవారు

## గ్రామ సమస్యల పరిష్కారానికే గడపగడపకు కార్యక్రమం



దువ్వూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

సమస్యలు పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎక్కుపల్లె, ఏకోపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2 గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం పథకాల ద్వారా ప్రతి ఇంటికి జరిగిన లబ్ధిని వివరించారు. రైతు భరోసా, వైఎస్ఆర్ చేయూత, అమ్మఒడి, సున్నా వడ్డీ, వైఎస్ఆర్ ఆసరా, తదితర పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, ఏఈలు సుబ్రమణ్యం, శివప్రసాద్, ఇతర అధికారులు, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 02ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ అడ్వైజర్ నాగార్జునరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరి రమణారెడ్డి చేతుల మీదుగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో మండల కన్వీనర్ సి. బాష, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపిపి రాజశేఖర్, కోఅప్షన్ నెంబర్ అల్లా, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉపసర్పచ్ఛ్‌లు, వైఎస్సారసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘననివాళి

నందలూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నందలూరులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి గజమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రా ష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఆయన చేసిన సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీ, రైతుల రుణ మాఫీ ఇప్పటికీ ప్రజలు చిరస్థాయిగా పెట్టుకున్నారని అలాంటి మహానేత పేదల పక్షాన నిలబడి బడుగు బలహీనవర్గాలకు అండగా నిలబడ్డారని అలాంటి మహానేత వర్ధంతి సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకున్నట్లు వైఎస్ఆర్‌పార్టీ నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, మండల వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, గొబ్బిళ్ల త్రినాథ్, నాయకులు, కార్యకర్త లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకలు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త



దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాతబస్టాండులో వైఎస్ వర్ధంతి వేడుకలను పురష్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, మందరం వేణు, బొల్లినేని రామ్మోహన్, యేల్చూరు అశోక్, టి.విశ్వనాథ్‌రెడ్డి, మిరియాల సురేఖ, పోలి ము రళి, దండు గోపి, పేరకం శంకర్, కౌన్సిలర్‌లు సనిశెట్టి నవీన్, తంబా సుబ్రమ ణ్యం, నల్లబోతుల ఈశ్వరయ్య, కృష్ణారావు, దాసరి పెంచలయ్య, భాస్కర్‌రాజు, వడ్డె రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, అడా చైర్మన్ సింగసాని గురు మోహన్, ఏపీ సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి, సగర కార్పొరేషన్ చైర్మన్ రమణమ్మ సీనయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజి వేముల రామసుబ్బారెడ్డి, మున్సిపల్ కన్వీనర్ వైసిపి జిల్లా కార్యదర్శి ఈగ యధారెడ్డి, వంకెల పోలిరెడ్డి తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మైదుకూరు నెల్లూరు సిద్ధవటం రోడ్లలోని వైయస్సార్ కాంస్య విగ్రహాలకు పాలాభిషేకం చేపట్టి అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రేణిల వసతి గృహంలో ఉండే అనాధ వృద్ధులకు అన్నదానం పండ్లు తినుబండారాలు వారి చేతులమీదుగా ఇతరులు చేశారు, అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలలో నేటికీ చెరగని ముద్ర వేసుకున్న వారిగా నిలిచారన్నారు, మంచితనానికి మారుపేరుగా ఉంటూ ఏ రాష్ట్రంలో లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేద ప్రజలకు చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు, అనంతరం అనాధ ఆశ్రమానికి 8,000 రూపాయలు నగదు ఆశ్రమ నిర్వాహకులు విడతల రవికుమార్ కు అందజేశారు, కార్యక్రమంలో జి.వెంకటేశ్వర్లు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్ రాజు పుత్త శ్రీరాములు, గాజుల పల్లె కేశవరెడ్డి వాకమల్ల నారాయణరెడ్డి డాక్టర్ శ్రీను మున్సిపల్ కౌన్సిలర్లు దుద్దుకూరు సత్యనారాయణ భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, సింగసాని శివయ్య ఫంగ చిన్న కృష్ణారెడ్డి వాకమళ్ళ రంగారెడ్డి, సరిటాల మౌలాలి చెవుల వెంకటేశ్వర్లు, బంగారు సీనయ్య రామచంద్రారెడ్డి, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంజన్నకు ఘనంగా శ్రావణ శనివారం పూజలు



గాలివీడు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

అంజన్న ఆలయంలో శ్రావణ మాసపు ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రం స్థానిక బ్రాహ్మణవీధిలో దక్షిణ ముఖంగా వెలసిన అంజన్న స్వామి ఆలయంలో మూడవ శ్రావణ శనివారం సందర్భంగా అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం పంచామృతాభిషేకం,అలంకరణ సేవ,సహస్రనామార్చన,తీర్థప్రసాద గోష్ఠి,తదితర కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ఈఓ కొండారెడ్డి,దాతలు శ్రీకాంత్ రెడ్డి,సుబ్బారెడ్డి,నారాయణ రెడ్డి,తంగాల చిన్న వెంకటరమణ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అభివృద్ధి కొరకు కుమ్మరపల్లె వాస్తవ్యులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి,పెద్దిరెడ్డి మురళీ ప్రకాష్ రెడ్డి రూ.10 వేలు నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

### ఎమ్మెల్యేచే నూతన పెన్షన్లు పంపిణీ

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



దివంగతనేత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్.విగ్రహానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రైతుల పక్షపాతిగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తింపు పొందారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడని ఆయన కొనియాడారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బాటలోనే తనయుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల నుంచి పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారన్నారు. వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ దీపావేమారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. సిటిఎం క్రాస్‌రోడ్డు, నిమ్మనపల్లె, రామసముద్రం, రూరల్ మండలాల్లో వైఎస్ఆర్‌చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు నివాళులర్పించారు.

## ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాను పక్కాగా పరిశీలించాలి

### కలెక్టర్ గిరీషా పిఎస్

కురబలకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



ఇంటింటికి వెళ్ళి ఓటర్ జాబితాను పక్కాగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్‌జాబితాను రూపొందించాలని సక్రమంగా పరిశీలిన చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లాకలెక్టర్ గిరిషా పిఎస్ అధికారులను హెచ్చరించారు. శనివారం కురబలకోట మండలం అంగళ్ళులో ఓటర్ జాబితా ఇంటింటాపరిశీలనలో భాగంగా బిఎల్‌ఓలు, రెవెన్యూ అధికారులు రూపొందిస్తున్న ఓటరు జాబితా రికార్డులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితాలో మార్పులు,చేర్పులు తొలగింపులు, డెత్, రిపీటెడ్, డబుల్ ఎంట్రీ, నూతన ఓటర్ల నమోదు తదితర అంశాలపై అధికారులు రూపొందించిన జాబితాలను పరిశీలించి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ఇంటింటా పరిశీలనపై స్థానికంగా ఇండ్లకు వెళ్ళి జాబితాలోని ఓటర్ల వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఇంటింటా పరిశీలనల్లో భాగంగా సంబంధిత వ్యక్తి, లేదా కుటుంబ సభ్యుల సంతకం లేదని ప్రతి ధరఖాస్తుపై తప్పనిసరిగా సంతకాన్ని తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎలక్షన్ కమీషన్ మార్గదర్శమేరకు ఇంటింటా పరిశీలనపై ఓటర్ల జాబితాను నిర్ధేశించిన పార్మెట్‌లో సక్రమంగా రూపొందించకపోవడంతో సిబ్బందిపై కలెక్టర్ అసహనం వ్యకపరిచారు. బిఎల్‌ఓల పనితీరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని డిప్యూటి తహశీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం అంగళ్ళు గ్రామ సచివాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది విధులు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. అలాగే ఎన్‌ఎచ్-71 మదనపల్లెనుంచి పీలేరు, ఎన్‌హెచ్-42 మదనపల్లెనుంచి మొలకలచెరువుకు జాతీయ రమదారుల పురోగతి అంశంపై అధికారులతో అంశాలవారీగా వివరాలు అడిగి తెలుసుకొన్నారు. లక్ష్యం మేరకు త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సందీప్‌కుమార్, స్పెషల్‌ఆఫీసర్ లక్ష్మీపతి, డిటి నవీన్, గ్రామ సెక్రటరీ ఎంజిటి ప్రసాద్, బిఎల్‌ఓలు, రెవెన్యూ అధికారులు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసి డ్రైవర్ మృతి

పీలేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



విధి నిర్వహణలో ఆర్టీసి డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. అన్నమయ్యజిల్లా పీలేరు డిపోకు చెందిన ఆర్టీసి సర్వీసు పీలేరు సుండుపల్లి బస్సు సర్వీసుకు డ్రైవర్‌గా విధిలు నిర్వహించేవాడు. విధినిర్వహణలో భాగంగా శనివారం సుండుపల్లికి వెళ్లి తిరుగు ప్రయాణంలో కెవిపల్లె మీదుగా గర్నిమిట్టకు వస్తుండగా మార్గమధ్యంలో డ్రైవర్ రాజగోపాల్(62) గుండెపోటు రావడంతో బస్సును పక్కన ఆపివేశాడు. అక్కడ నుండి చికిత్సల నిమిత్తం గర్నిమిట్ట ఆసుపత్రికి తరలించడంతో అక్కడ నుంచి మెరుగైన వైద్యంకోసం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే డ్రైవర్ రాజగోపాల్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుని రాజగోపాల్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒకకుమారుడు కలరు. ఆయన మృతికి పీలేరు ఆర్టీసి సహచర ఉద్యోగులు సంతాపం తెలిపారు.

## నూతన పెన్షన్లను అందజేసిన వైసిపి నాయకులు

బద్వేల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త



బద్వేల్ మున్సిపాలిటీ 1వ వార్డు,17వ వార్డ్ నందు కొత్తగా మంజూరైన వితంతు,వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లను శనివారం వైసిపి సీనియర్ నాయకులు సింగసాని శివయ్య, 17, వ వార్డ్ కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ డీలర్ బుజ్జి ఓబయ్య సచివాలయ సిబ్బంది నర్సారెడ్డి చిరంజీవితో పాటు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 52 నెలలుగా జగనన్న పరిపాలన లో ఈ రాష్ట్ర%శీ% సుభిక్షంగా ఉన్నదని, పేదల కు మేలు జరగాలంటే రాబోయే రోజుల్లో కూడా మనం జగనన్నను గుర్తుపెట్టుకుని వైసీపీని భారీ మెజారిటీ గెలిపించాలన్నారు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కుల మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు, వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వార్డు ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.